# మున్నూరుకాపులు రాజకీయంగా ఎదగాలి



**ఆర్థికంగా నిలదొక్కుకుని,ఇతరులను కూడా కలుపుకుంటూపోతూ,పేదలకు తోచిన సాయం చేస్తూ సమాజంలో పేరు గౌరవ ప్రతిష్టలు పెంపొందించుకోవాలి ఎంపీ వద్దిరాజు ఇల్లందు వనసమారాధనకు ముఖ్య అతిథిగా హాజరైన మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**










**ఇల్లందు,నవంబర్ 24(తరంగాలు):**రాష్ట్ర జనాభాలో 20శాతానికి పైగా ఉన్న మనం అవసరమైన,ముఖ్యమైన ప్రతి సందర్భంలో సంఘటిత శక్తిని ప్రదర్శించాలని,రాజకీయంగా మరింతగా ఎదిగేందుకు ముందుకు సాగాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో మున్నూరుకాపు వనసమారాధనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఇల్లందు శివారు లలితాపురంలోని మామిడితోటలో ఆదివారం ఏర్పాటు చేసిన ఈ కార్తీక మాస వనసమారాధనకు మున్నూరుకాపులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మన మున్నూరుకాపుల ఐకమత్యాన్ని, శక్తిని గుర్తించి రాజకీయంగా సముచిత గౌరవమిచ్చారని వివరించారు.అదే కాంగ్రెస్ గత ఎన్నికల్లో మున్నూరుకాపులకు తీవ్ర అన్యాయం చేసిందని,కేవలం మూడంటే మూడే అసెంబ్లీ సీట్లిచ్చిందని పేర్కొన్నారు.మన వారిలో ఈమధ్య చైతన్యం పెరుగుతుందని,విద్యా, ఉద్యోగ రంగాలలో బాగానే రాణిస్తున్నామని, ఆర్థికంగా, రాజకీయంగా మరింతగా ఎదిగేందుకు పట్టుదలతో ప్రయత్నించాలని ఎంపీ రవిచంద్ర చెప్పారు.వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ,లోకసభ, శాసనమండలి స్థానాలు కూడా పెరుగుతున్నాయని,మహిళలతో పాటు బీసీ రిజర్వేషన్లు కూడా అమలు కానున్నాయన్నారు.వచ్చే అవకాశాలను అందిపుచ్చుకునేందుకు మనం సంసిద్ధంగా ఉండాలని ఎంపీ వద్దిరాజు సలహానిచ్చారు.పిల్లల్ని బాగా చదివిస్తూ, ఆర్థికంగా నిలదొక్కుకుని,ఇతరులను కూడా కలుపుకుంటూపోతూ, పేదలకు తోచిన సాయం చేస్తూ సమాజంలో పేరు గౌరవ ప్రతిష్టలు పెంపొందించుకోవలసిందిగా ఎంపీ రవిచంద్ర హితవు పలికారు.ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు విచ్చేసిన ఎంపీ వద్దిరాజుకు మున్నూరుకాపులు ఆత్మీయ స్వాగతం పలికారు.వనసమారాధనలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగల రాజేందర్,సంఘం ప్రముఖులు మరికల్ పోత సుధీర్ కుమార్,శీలంశెట్టి వీరభద్రం, పింగళి నరేష్ తదితరులు ప్రసంగించారు.ఈ సందర్భంగా ఇల్లందు మున్నూరుకాపు సంఘం ప్రముఖులు అతిథులు ఎంపీ రవిచంద్ర, ఆకుల గాంధీ, సుధీర్, రాజేందర్, నరేష్ లను గజమాల వేసి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పగడాల చందర్,ఎలమందల వాసు,కటకం పద్మావతి,కొక్కు సరిత,పాలెపు ఆనంద్, ఆకుల రాజేందర్, పసుపులేటి విజయలక్ష్మీ,కల్వల సుధాకర్,పోతునూరి మాధవ్,రాజూరి మంజుల,పెద్దినేని హరినాథ్,గుండపల్లి సతీష్,పెద్దినేని రామకృష్ణ,చిట్టి రాహూల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ", "జై జై మున్నూరుకాపు","వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి వద్దిరాజు రవన్న నాయకత్వం వర్ధిల్లాలి"అనే నినాదాలు మిన్నంటాయి.

## మున్నూరుకాపులు సంఘటితంగా

# ముందుకు సాగాలి

**మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**



**కొత్తగూడెం,నవంబర్24(తరంగాలు):** రాజకీయాలలో న్యాయమైన హక్కుల సాధనకు,వాటా దక్కించుకునేందుకు మనమందరం మరింత సంఘటితంగా ముందుకు సాగుదామని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.రాష్ట్ర జనాభాలో మున్నూరుకాపులు 20శాతానికి పైగా ఉన్నప్పటికి సరైన ప్రాతినిథ్యం లభించకపోవడం విచారకరమన్నారు.కార్తీక మాసం సందర్భంగా కొత్తగూడెంలో మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఆదివారం ఏర్పాటు చేసిన వనసమారాధన మహోత్సవానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మున్నూరుకాపులకు సముచిత రీతిలో పదవులిచ్చి గౌరవించారన్నారు.తనతో పాటు మరో ఇద్దరిని రాజ్యసభ కు పంపారని, ఆరుగురిని ఎమ్మెల్సీలను చేశారని,పది మందికి ఎమ్మెల్యే సీట్లించి,ఇద్దరిని హైదరాబాద్ మహానగర మేయర్లను చేసి గుర్తింపునిచ్చారని వివరించారు.అదే కాంగ్రెస్ గత ఎన్నికల్లో ముగ్గురికి ఎమ్మెల్యే సీట్లిస్తే,అందులో ఒకరే గెలిచారని, మంత్రిమండలిలో స్థానం కల్పించలేదని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.కులగణన సందర్భంగా మన వాళ్లు మున్నూరుకాపు అని తప్పకుండా రాయాలని, జనాభాలో పెద్ద సంఖ్యలో ఉన్న విషయాన్ని నిరూపించుకోవాలని సలహానిచ్చారు.అవసరమైన, ముఖ్యమైన ప్రతి సందర్భంలో కూడా మనం బల ప్రదర్శన చేయాలని, సంఘటిత శక్తిని చాటి చెప్పాలన్నారు.వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, లోకసభ సీట్లు పెరుగుతాయని, మహిళా,బీసీ రిజర్వేషన్లు అమలు కానున్నాయని ఈ అవకాశాన్ని మనం సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఉందని ఎంపీ వద్దిరాజు వివరించారు.ఇందుకుగాను మనం ఇతర బీసీ కులాల వారితో స్నేహభావాన్ని పెంపొందించుకుంటూ రాజ్యాధికారం వైపు వడివడిగా అడుగులు వేద్దామన్నారు.హైదరాబాద్ కోకాపేటలో కేసీఆర్ కేటాయించిన విలువైన ఐదెకరాలలో మున్నూరుకాపు భవనాన్ని గొప్పగా నిర్మించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశామన్నారు.అలాగే, కొత్తగూడెం,పాల్వంచలలో భవనాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందజేస్తానని ఎంపీ రవిచంద్ర హామీనిచ్చారు.కార్యక్రమంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మునిసిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ,మున్నూరుకాపు ప్రముఖులు ఎడవెల్లి కృష్ణ,గడల శ్రీనివాసరావు,ఆకుల గాంధీ,వనమా రాఘవ,మరికల్ పోత సుధీర్ కుమార్,శీలంశెట్టి వీరభద్రం,రంగా కిరణ్,కాపు కృష్ణ,ఆళ్ల మురళి,భీమా శ్రీధర్, సత్యభామ, భండారు రుక్మేందర్ రావు,కాసుల వెంకట్,కొత్వాల శ్రీనివాస్,జోగం తారక రామారావు,వల్లాల ప్రసాదరావు, హన్మంతరావు,బాపట్ల మురళి, తోట దేవీప్రసన్న,రావి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ"," జైజై మున్నూరుకాపు","వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి మున్నూరుకాపుల ఐక్యత వర్ధిల్లాలి"అనే నినాదాలు మిన్నంటాయి.ఈ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో హాజరైన మున్నూరుకాపులంతా ఆత్మీయంగా పలకరించుకుంటూ భోజనాలు చేశారు.

## బీఆర్ఎస్ పార్టీకి ధర్నా చేసే

# నైతిక హక్కు లేదు



టిపిసిసి గీత సెల్ సెక్రటరీ వెంకట రమేష్ గౌడ్

**వరంగల్ ప్రతినిధి,నవంబర్24(తరంగాలు):** ప్రజల విశ్వాసం కోల్పోయిన టిఆర్ఎస్ పార్టీకి ధర్నాలు చేసే నైతిక హక్కు లేదని టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ విమర్శించారు.గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు లేని ప్రేమ గిరిజనులపై ఇప్పుడు ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు.లగచర్ల మంటను మానుకోటకు విస్తరించాలన్న మీ దురాలోచన ప్రయత్నాన్ని చైతన్యవంతులైన మహబూబాబాద్ ప్రజలు తిప్పి కొట్టాలన్నారు.10 సంవత్సరాల మీ పాలనలో ప్రశ్నించిన వారిని బెదిరించి జైల్లో పెట్టిన మీరు ధర్నాలు,రాస్తారోకో లు అంటూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజల విశ్వాసం కోల్పోయిన మీరు కోర్టు అనుమతితో ఎన్ని ధర్నాలు చేసిన దండగే అని వెంకట రమేష్ గౌడ్ పేర్కొన్నారు.

# ఆటో ఎక్స్ పోను సందర్శించిన ఎంపీ వద్దిరాజు



**ఖమ్మం ప్రతినిధి,నవంబర్24(తరంగాలు):** కస్టమర్లకు అన్ని రకాల వాహనాలు ఒకే చోట అందుబాటులో ఉండేలా ఆటో ఎక్స్ పో నిర్వహించిన నమస్తే తెలంగాణ,టీ న్యూస్, తెలంగాణ టుడే యాజమాన్యం మంచి పని చేసిందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అభినందించారు.నమస్తే తెలంగాణ,టీ న్యూస్, తెలంగాణ టుడేల ఆధ్వర్యాన ఆదివారం సాయంత్రం ఖమ్మంలో ఏర్పాటు చేసిన ఆటో ఎక్స్ పో ముగింపు కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నమస్తే తెలంగాణ,టీ న్యూస్ తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించాయని,వార్తలు,కథనాలతో ప్రజల్ని మరింత చైతన్యపర్చాయన్నారు.అలాగే,స్వామి కార్యంతో పాటు స్వకార్యం నిర్వహిస్తూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవలందిస్తున్నాయని నమస్తే తెలంగాణ, టీ న్యూస్, తెలంగాణ టుడేలను ఎంపీ రవిచంద్ర ప్రశంసించారు.ఈ సంస్థలు ప్రాపర్టీ షోలు నిర్వహిస్తూ ప్లాట్స్,ఇండ్లు,విల్లాలు,ఫ్లాట్స్ కొనుగోలు చేసే ప్రజలు మోసపోకుండా విశేష సేవలందిస్తున్నాయని కొనియాడారు.ఈ ఎక్స్ పో ద్వారా అన్ని రకాల ఆటో మోబైల్ కంపెనీల వాహనాలు ఒకే చోట ప్రదర్శించడం వల్ల కస్టమర్లు షోరూంలకు తిరుగాల్సిన ఇబ్బందులు తప్పుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనాలు,కార్లు కొనుగోలు చేయదల్చిన వారికి వెంటనే రుణ సదుపాయం కల్పించడానికి ప్రముఖ బ్యాంకుల ప్రతినిధులను ఇందులో భాగస్వాములను చేయడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు ఆటో ఎక్స్ పో లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు, ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాన్ని నడిపి చూశారు.ఎక్స్ పో నిర్వహించిన ఆ యా సంస్థల ప్రతినిధులు వేణు, సాంబశివరావు, బోయిన శేఖర్, రాంబాబు తదితరులు ఎంపీ రవిచంద్ర చేత ఆటో మోబైల్ షో రూంల యజమానులు,ఆ యా బ్యాంకుల ఉద్యోగులకు జ్ఞాపికలు అందించారు.




# సుగుణమ్మ చిత్రపటానికి ఎంపీ వద్దిరాజు నివాళి



**ఖమ్మం ప్రతినిధి,నవంబర్24(తరంగాలు):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తిలో తన మిత్రుడు ఆవుల రామారావు అత్త దివంగత బాస సుగుణమ్మకు ఘనంగా నివాళులర్పించారు.ఆమె ఈనెల 20వతేదీన మృతి చెందగా, ఆదివారం సాయంత్రం గుబ్బగుర్తిలోని నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు,సుగుణమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.ఆమె కుమారులు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, కూతుళ్లు-అల్లుళ్లు ఆవుల విజయలక్ష్మీ-రామారావు,ఆకుతోట లక్ష్మీ -రాజశేఖర్, వారి కుటుంబ సభ్యులను ఎంపీ వద్దిరాజు పరామర్శించారు.అలాగే, ఎంపీ రవిచంద్ర సన్నిహితులు ఆకుల గాంధీ,మరికల్ పోత సుధీర్,శీలంశెట్టి వీరభద్రం ఆమె చిత్రపటానికి పూలు వేశారు.